http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 1 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# దమ్ముంటే అక్కడికి రా!



- నువ్వో నేనో చూసుకుందాం..
- ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదు
- కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నాం
- కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు
- రుణ మాఫీ వడ్డిలకే సరిపోయింది..

## ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన

- 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.
- కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్
- ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు

షాద్‌నగర్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం షాద్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. ధనిక రాష్ట్రమంటూ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చావంటూ కేసీఆర్‌పై ఆయన నిప్పులు చెరిగారు. దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రా.. అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రుణమాఫీ చేయలేదంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఆయన అసెంబ్లీకి వస్తే అందుకు సంబంధించిన లెక్కలు సైతం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో



## ఇంకా ఎంత సమయం కావాలి?

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి
- మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత
- రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?
- అంటూ తెలంగాణ స్పీకర్‌ను సూటిగా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం
- తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా

హైదరాబాద్

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులోశుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైసెలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం - మిగతా3లో

## అందరికీ దేశాభివృద్ధి ఫలాలు



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.
- మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది
- దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం
- అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం.



## రైతు భరోసా డబ్బులు వేయండి

- ఇది కొనసాగుతున్న పథకమే
- ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టకండి?
- కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్

ఎన్నికలు గ్రాడ్యుయేట్లు టీచర్లకే పరిమితం. రైతు భరోసాతో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశమే లేదు. ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు. అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్స్ లో వేయాల్సిందే. రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాల్సిందే నని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీల అకౌంట్స్ లో వేయాల్సిందే. ఎన్నికల కోడ్ సాకుతో ఆపితే - మిగతా3లో

## నేను కొడితే మామూలుగా ఉండదు!



- గట్టిగా కొట్టడం తన అలవాటు
- గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా
- తాను ఎన్నో ప్రభుత్వాలను చూశా..
- ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు.
- కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ - మిగతా3లో



## వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

- దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది
- 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు
- ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది.
- ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రధాని మోదీ.
- 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకం

## తెలంగాణ ఆర్థిక సంక్షోభం

# ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

- రాష్ట్ర ఖజానా ఖాళీ.. ఉద్యోగుల జీతాలకూ సమస్యే..
- కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు.. ప్రజాధనం దుర్వినియోగం
- దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం
- పెట్టుబడుల ఆహ్వానం.. కేవలం మాటల మూటలే
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలి
- గవర్నర్‌కు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విజ్ఞప్తి



## 'పేలవంగా ఉంది'

- 'రాష్ట్రపతి చివరి వరకు చాలా అలసిపోయారు
- ఆమె మాట్లాడలేకపోయారు.
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు
- మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు



# అందరికీ దేశాభివృద్ధి ఫలాలు

ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని" చెప్పారు.

# వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏడీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు. తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు.



సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు.ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశంఢ ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారుఢ వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం కేసులో

# తమిళనాడు కోర్టు సంచలన తీర్పు!

తమిళనాడు వెల్లూరులో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు మహిళా కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నలుగురు నిందితులకు కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే, ఒక్కొక్కరికి రూ.25వేల జరిమానా విధించింది. 2022లో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఘటనను పలువురు సభ్యులు శాసనసభలో లేవనెత్తారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. మార్చి 16, 2022న, తమిళనాడులోని వెల్లూరులో ఒక మహిళా వైద్యురాలు తన స్నేహితుడితో కలిసి సినిమాకి వెళ్లారు. సినిమా అయ్యాక అర్ధరాత్రి ఇద్దరూ థియేటర్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో ఆటో అటువైపుగా వచ్చింది. అప్పటికే ఆ ఆటోలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. సదరు వైద్యురాలు డ్రైవర్‌ని ఆసుపత్రి వరకు వెళ్లాలని చెప్పింది. ఆ తర్వాత ఆటో ఎక్కి బయలుదేరింది. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలోనే కాకుండా.. మరో రూట్‌లో వెళ్లడంతో పాటు ఆటోను స్పీడ్‌గా నడపడం మొదలుపెట్టాడు. సదరు వైద్యురాలు ఎందుకు వేరే రూట్‌లో వెళ్తున్నామని డ్రైవర్‌ను ప్రశ్నించగా.. రాత్రి సమయంలో ఆ రూట్ మూసి ఉంటుందని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత శ్మశానవాటిక సమీపంలోని నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి ఆటోను నిలిపాడు. ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులతో పాటు డ్రైవర్ వైద్యురాలితో పాటో ఆమె మిత్రుడిని కొట్టి బెదిరించారు. ఆ తర్వాత ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆమె వద్ద రూ.40వేలతో పాటు బంగారాన్ని సైతం లూటీ చేశారు. లేడీ డాక్టర్ కొద్దిరోజులు భయంతో పోలీసులకు ఫిర్యాదు



చేయలేదు. కొద్దిరోజులకు ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. తాగిన మత్తులో సామూహిక అత్యాచారం చేసినట్లు అంగీకరించారు. కొద్దిరోజులకు మిగతా నిందితులను సైతం అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ పార్థిబన్, రోజువారీ కూలీ మణి అలియాస్ మణికందన్, అతని స్నేహితులు భరత్, సంతోష్‌లను అరెస్టు చేశారు. ఐదో నిందితుడు మైనర్ కావడంతో జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన వెల్లూరు సెషన్స్ (ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టు) జడ్జి ఎస్ మాగేశ్వరి భాను రాక ముందు నిందితులను హాజరుపరచగా.. నలుగురు నిందితులను దోషులుగా తేలుస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష విధించారు. రూ.25వేల జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

## దేశంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరు టెర్రరిస్టులు.. మట్టుబెట్టిన సైన్యం




శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో అక్రమచొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. గురువారం రాత్రి పూంచ్ సెక్టార్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద ఇద్దరు ముష్కరులు దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. గుర్తించిన భద్రతా బలగాలు వారిని అడ్డుకునేందుకు యత్నించగా, ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు. ఎల్‌ఓసీ వద్ద రాత్రంతా కాల్పులు జరిగాయని, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టామని తెలిపింది. గత నెలలో కుల్గామ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. డిసెంబర్ 18న కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారనే సమాచారంలో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఐదుగురు ముష్కరులు చనిపోయారు.

## మోదీ ఆమెరికా పర్యటనపై విదేశాంగ శాఖ ఏం చెప్పిందంటే?

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించే అవకాశంపై కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోనులో సంభాషించుకున్నారని, సాధ్యమైనంత త్వరగా మోదీ అమెరికాలో పర్యటించేందుకు ఇరుదేశాల అధికారులు కసరత్తు చేస్తున్నారని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఇండో-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా మోదీ పర్యటన ఉంటుందని, ఏ తేదీల్లో అమెరికా వెళ్తారనేది త్వరలోనే తెలియజేస్తామని వివరించారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాను ఇండియాకు రప్పించే విషయమై జైశ్వాల్ మాట్లాడుతూ, నిందితుడి పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు కొట్టేసిందని, దీంతో సాధ్యమైనంత త్వరగా అతన్ని భారతదేశానికి అప్పగించేందుకు అవసరమైన విధివిధానాలపై అమెరికాతో సంప్రదింపులు సాగిస్తున్నామని చెప్పారు.




అక్రమ వలసలపై..

అక్రమ వలసలపై ఇండియా వైఖరి చాలా స్పష్టంగా ఉందని, వీటిని ఎట్టపరిస్థితుల్లోనూ అంగీకరించరాదన్నదే భారత్ వైఖరి అని తెలిపారు. మైగ్రోషన్, మొబిలిటీపై ఇండియా-యూఎస్ మధ్య పరస్పర సహకారం ఉందన్నారు. అక్రమ వలసల నిరోధానికి అవసరమైన ప్రక్రియతో ముందుకు వెళ్తామని చెప్పారు.

## ఆప్‌కు షాక్.. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు రాజీనామా

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీకి శుక్రవారంనాడు రాజీనామా చేశారు. మరో ఐదు రోజుల్లో (ఫిబ్రవరి 5) పోలింగ్ ముంచుకొస్తున్న తరుణంలో ఎమ్మెల్యేల రాజీనామా ఆ పార్టీలో అసంతృప్తి పెరిగిందనే సంకేతాలకు తావిస్తోందని అంటున్నారు. పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యేలలో భావనా గౌర్ (పాలం), రాజేష్ రిషి (జనక్‌పురి), మదన్‌లాల్ (కస్తూర్బా నగర్), రోహిత్ కుమార్ మెహ్రౌలియా (త్రిలోక్‌పురి), భూపిందర్ సింగ్ జూన్ (బిజ్వాసన్), నరేష్ యాదవ్ (హెహ్రౌలి) పవన్ కుమార్ శర్మ (ఆదర్శ్ నగర్) ఉన్నారు. నరేష్ యాదవ్ శుక్రవారంఉదయం తన రాజీనామాను ప్రకటించడంలో పార్టీలో అంతర్గత కలహాలు ముదిరినట్టు ఊహాగానాలు మొదలయ్యారు. అయితే మరో ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయడం పార్టీకి గట్టిదెబ్బగా అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం అరవింద్ కేజ్రీవాల్‌కు గట్టి సవాలు కావచ్చని చెబుతున్నారు.




ఎమ్మెల్యేల తదుపరి చర్య ఏమిటి?

అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వకపోవడం, పార్టీలో అంతర్గత పరిస్థితులపై అసంతప్తి వంటి కారణాలు ఎమ్మెల్యేల రాజీనామాకు దారితీసినట్టు ప్రచారం జరుగుతుండగా, వీరి తదుపరి చర్యపై కూడా చర్చ జరుగుతోంది. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు మాత్రం వేరే పార్టీలో చేరే అవకాశాలపై ఇంతవరకూ ఎలాంటి ప్రకటన లేదు. మరోవైపు, ఎమ్మెల్యేల సామూహిక రాజీనామాపై ఆప్ సైతం అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, సామూహిక రాజీనామాలతో కీలక నియోజకవర్గాల్లో ఆప్ విజయావకాశాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 'పేలవంగా ఉంది'..

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దీనిపై స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై వివాదం చెలరేగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించాలని సోనియా గాంధీని మీడియా ప్రతినిధులు అడిగారు. 'తప్పుడు వాగ్దానాలు' అని మెల్లగా ఆమె అన్నారు. 'రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయారు. పేలవంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించారు. తన తల్లి వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. 'బోరింగ్ నో కామెంట్స్ అదే విషయాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారా?' అంటూ సోనియా గాంధీ మాటల భావాన్ని ప్రస్తావించారు. మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. వారు అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్ విమర్శించారు. 'సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులు రాష్ట్రపతిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. ద్రౌపది ముర్ము ఆదివాసీ కుటుంబానికి చెందినవారు. ఇప్పుడు ఆమె మన దేశంలో నంబర్ వన్ పౌరురాలు. కాంగ్రెస్ జమీందారీ మనస్తత్వం దానిని అంగీకరించదు. అందుకే వారు ఆమె ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నారు' అని అన్నారు.



# దమ్ముంటే అక్కడికి రా..

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

**హామీలు ఇచ్చి..**

పాలమూరును సైతం కేసీఆర్ ఎండబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారని.. కానీ ఎవరూ బాధపడడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరి హామీలను తాము ఎగ్గొట్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చామని గుర్తు చేశారు.

రుణ మాఫీ వడ్డిలకే సరిపోయింది..

గత ప్రభుత్వం విద్యా శాఖను సైతం నిర్వీర్యం చేసిందంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. ఆ ధనిక రాష్ట్రం తెలంగాణను కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. 2023లో తమకు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి అప్పగించారన్నారు. గత ప్రభుత్వం రూ.18 వేల కోట్లే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇది రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. 60 రోజుల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరం..**

సోషల్ మీడియాలో తన కంటే ఎక్కువ లైక్‌లు.. వచ్చాయని కేసీఆర్ చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేంద్ర మంత్రి, సీఎంగా చేసిన వ్యక్తి.. లైక్‌లు ఎక్కువ వచ్చాయని సంబరపడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొను.. నువ్వో నేనో చూసుకుందామని కేసీఆర్‌కు స్పష్టం చేశారు. ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్‌కు.. ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయన్నారు.

**బీఆర్ఎస్ మారలేదు...**

ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదని చెప్పారు. అంతకుముందు రంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఆ క్రమంలో150 ఏళ్లు పూర్తి చేసుకొన్న మొగిలిగిద్ద జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొగిలిగిద్ద పాఠశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎందరో ప్రముఖులు ఈ పాఠశాల్లో చదివారని గుర్తు చేశారు. అలాగే ఈ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ పాఠశాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి.. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికా రులను ఆదేశించానని చెప్పారు. మొగిలిగిద్దకు సుమారు రూ.16 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**55 రోజుల్లోనే..**

గత ప్రభుత్వం హయాంలో టీచర్ నియామకాలు జరగలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. గతంలో నోటిఫికేషన్లు ఇస్తే ఏళ్ల తరబడి నియామక ప్రక్రియ జరిగేదన్నారు. కానీ తమ ప్రభుత్వం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇక గత ప్రభుత్వం యూనివర్సిటీలను సైతం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత సర్కార్.. వాటిని పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం రాగానే వీసీలను నియమించామని.. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఖర్చు కాదు.. భవిష్యత్తుపై పెట్టుబడి..

విద్యపై చేసేది ఖర్చు కాదని.. భవిష్యత్తుపై పెట్టుబడి అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విద్యా శాఖ తన వద్దే ఉందని.. నిత్యం పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచ లేదన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంచాలని.. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

మట్టిలో మాణిక్యాలు..

దేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా.. బంగారు పతకం సాధించలేదని.. కానీ దక్షిణకొరియాలో కోటి మంది ఉన్నా 32 బంగారు పతకాలు సాధించిందని గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలతోపాటు నగదు ప్రోత్సహకాలు సైతం ఇస్తున్నామన్నారు. గతంలో సమాజ సమస్యలను సైతం.. యూనివర్సిటీ విద్యార్థులు పరిష్కరించేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం యూనివర్సిటీలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను సైతం బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏదైనా లోపాలుంటే సవరించుకుని తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన

**హైదరాబాద్, జనవరి 31:** నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.

రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్ చేశారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నారు. ప్రతీ గదిలో గాలి, వెలుతులు ఉండేలా డిజైన్లు చేశారు. అత్యాధునిక టెక్నాజీలతో కూడిన మార్చురీ ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులను నిర్మిస్తారు. ప్రస్తుతం అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో



నిర్మించాలని నిర్ణయించారు.

ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు...

భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్థిక సంక్షోభం - ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

**హైదరాబాద్ :** తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.

**రాష్ట్ర ఖజానా ఖాళీ**
**ఉద్యోగుల జీతాలకూ సమస్యే..**

రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజరారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తూ, త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక ఆదాయ వనరులను సమకూర్చుకునే విషయాన్ని కూడా పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత బడ్జెట్ వివరాలను గమనిస్తే.. పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, బయట నుంచి వచ్చే అప్పులన్నీ చూసకుంటే.. నికరంగా తగ్గకుండా వచ్చేది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి



వస్తున్న గ్రాంట్ల ద్వారానేనని పక్కాగా తెలియజేశారు. కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం పొందాలని చూస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన భూముల ద్వారా కొత్త అప్పులు ఇవ్వకుంటే.. తమ బ్యాంకులలో ప్రభుత్వ అకౌంట్లను తప్పించి, డిపాజిట్లు తీసేస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలనుకోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు.

**కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు ? ప్రజాధనం దుర్వినియోగం**

కాంగ్రెస్ ప్రభుత్వం 35 కొత్త కార్పొరేషన్లకు రాజకీయ నియామకాలు చేసింది. ఈ నియామకాల కారణంగా కొత్తగా ఆఫీసులు, సలహాదారులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు, గౌరవ వేతనాలతో భారం ఖజానాపై పడింది. ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడంపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడింది.

**దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం లేదా సంక్షేమ పథకాల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అనవసరం. రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు, కానీ ప్రభుత్వం భారీ వ్యయాలకు పాల్పడుతోందని ఎన్వీఎస్ఎస్ మండిపడ్డారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయాలనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉంది. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల ఆస్తులేమో పెరిగిపోతున్నాయని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను ఆపాలంటే, ఖజానా గుల్లకాకుండా చూడాలని, ఆదాయ వనరులను సరిగ్గా ఖర్చుపెట్టాలని, రానున్న 2-3 నెలలు చాలా క్లిష్టమైనవని ఆయన సూచించారు.

**పెట్టుబడుల ఆహ్వానం.. కేవలం మాటల మూటలే**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాల్లేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడకపోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ నియామకాలను రద్దు చేసి, దుబారా ఖర్చులను ఆపాలి. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు

## రైతు భరోసా డబ్బులు వేయండి

-మొదటిపేజీ తరువాయి



ఊరుకునేది లేదు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. పైగా జరిగే ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమన్నారు. ఈ మేరకు బండి సంజయ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని కోరారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా పైసలు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నెలలోనైనా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక, పంట పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ తరుణంలో చేతికందే సొమ్మును కూడా ఆపేస్తే రైతు నోట్లో మట్టికొట్టినట్లే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమన్నారు. అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమన్నారు. అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో, దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలితే ఇప్పటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, మిగిలిన వారిని ఎంపిక చేయకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రైతు భరోసా సొమ్ము వేయడంతోపాటు మిగిలిన 3 పథకాలకు సంబంధించి లబ్ది చేకూర్చే ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## నేను కొడితే మామూలుగా ఉండదు!

-మొదటిపేజీ తరువాయి

మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

## ఇంకా ఎంత సమయం కావాలి?

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. “బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా ?” అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నయ్..!
## కాంగ్రెస్ రైతు భరోసాపై కేటీఆర్ సెటైర్లు..!

సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టాణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు. పదేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయన్నారు.

## సంపాదకీయం

# ‘రక్తహీనత ముక్త్‌భారత్’ ప్రభుత్వ లక్ష్యం


కేంద్ర ప్రభుత్వం 2018లో రక్తహీనత ముక్త్‌భారత్ అన్న సంకల్పంతో మొత్తం ఆరు లక్షాలతో నివారణ మార్గాలను సూచించింది. ఆ మేరకు ఆహార విధానం, వైద్యచికిత్స, ఐరన్ లోపాన్ని నివారించడం, తీవ్రమైన రక్తహీనత ఉన్న గర్భిణులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించడం, దీని కోసం మెడికల్ ఆఫీసర్లకు, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మొదలైన విధానాలు ఆరు లక్షాల్లో ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 5(201921) ప్రకారం ఆరు గ్రూపుల వారిలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని తేలింది. పురుషుల్లో 25.0%, (1519 సంవత్సరాలు), మహిళల్లో 57.0% (1549 సంవత్సరాలు), కౌమార దశలో ఉన్న అబ్బాయిల్లో 31.1% (159 సంవత్సరాలు), కౌమార దశలో ఉన్న బాలికల్లో 59.1%, గర్భిణీలలో 52.2% (15 49 సంవత్సరాలు) పిల్లల్లో 67.1 శాతం (659 నెలలు) వరకు ఉంటుందని తేలింది. కొన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు రక్తహీనత తీవ్రంగా చూపించాయి. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణలోని మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటోంది. 15 నుంచి 45 సంవత్సరాల వయసుగల మహిళలు తెలంగాణ రాష్ట్రంలో 57.6 శాతం వరకు ఉండగా, వీరిలో అత్యధిక శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. 59.1% మంది బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని తేలింది. మహిళల్లో రక్తహీనత అన్నది 15 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న కౌమార బాలికలకు లీటరు రక్తానికి 120 గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ సాంద్రత, గర్భిణీలో 110 గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ కంటెంట్ ఉంటే రక్తహీనతగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచిస్తోంది. సాధారణంగా ఐరన్ లోపమే అనీమియాకు దారి తీస్తుందన్న అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ విటమిన్ బి12 లోపం నుంచి వాయు కాలుష్యం వరకు తదితర అంశాలు అనీమియాకు దారి తీస్తున్నాయన్న ఉదంతాలు బయటపడ్డాయి. ఐరన్ లోపమే అనీమియాకు ప్రధాన కారణమన్న సంప్రదాయ విజ్ఞానానికి భారతదేశంలో కాలం చెల్లిపోవచ్చు. ఈ అధ్యయనంలో అనేక సంస్థలకు చెందిన పరిశోధకులు పాల్గొన్నారు. ఈ వారం మొదట్లో ఈ అధ్యయనం వెలువడింది. అనీమియా పరీక్షకోసం ప్రజారోగ్య కార్యక్రమాల కింద ఎక్కువగా సేకరించిన రక్తనమూనాలు నాటకీయంగా అంచనాలను మార్చివేయవచ్చు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఈ అధ్యయనం వెలువడింది. ఎర్రరక్తకణాలు లేదా హిమోగ్లోబిన్ తగినంతగా లేకపోతే అనీమియా వస్తుందని వైద్యులు సాధారణంగా చెబుతుంటారు. ఐరన్ విటమిన్ లోపించడం వల్లనే అనీమియాకు దారితీస్తుందన్న సామాన్య పరిజ్ఞానమే ప్రజారోగ్య విధానాల వెనుక నడిపించేశక్తిగా ఉంటుంది. తద్వారా ఐరన్ సప్లిమెంటేషన్ లేదా ఆహార పదార్థాలలో ఐరన్ ధాతువును కలపడం (బయో ఫోర్టిఫికేషన్) వంటివి జరుగుతున్నాయి. అయితే 2019 నుంచి 2021 వరకు ఐదోసారి నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) ప్రకారం దశాబ్దాలుగా ప్రభుత్వపాలసీ జోక్యం ఉన్నప్పటికీ అనీమియా మరింత అధ్వానంగా మారుతోందని తేలింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆర్థిక సాయంతో నిర్వహించిన తాజా అధ్యయనంలో 8 రాష్ట్రాలకు చెందిన 4500 మంది నుంచి వీనస్ బ్లడ్ హిమోగ్లోబిన్ నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. మొత్తం మీద 34.9% అనీమిక్ అని తేలింది. ఇందులో 9% మాత్రమే ఐరన్ లోపించిన అనీమియాగా బయటపడింది. 22 శాతం అనీమియాకు తెలియని కారణాలు ఉన్నాయని తేలింది. అన్ని గ్రూపుల్లో తెలియని కారణాల వల్ల ఏర్పడిన అనీమియా భారీ నిష్పత్తిని అధ్యయనం చేశారు. రక్తాన్ని ఉత్పత్తి చేయగల బి12 లేదా ఫోలేట్ లేదా హిమోగ్లోబినోపథీస్, కనుగొనలేని రక్తహీనత, అపరిశుభ్రత వాతావరణం (20) లేదా వాయుకాలుష్యం వంటి ఇతర కారణాలు అనీమియాకు దారి తీస్తున్నాయని పరిశోధకులు కనుగొన్నారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 లో 60.8% అనీమియా వ్యాప్తితో పోలిస్తే 15 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో 41% వరకు అనీమియా వ్యాప్తిలో ఉంటోంది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 సర్వేలో 62.6% అనీమియా వ్యాప్తితో పోలిస్తే 15 నుంచి 19 ఏళ్ల కౌమార బాలికల్లో 44.3 శాతం అనీమియా వ్యాపించి ఉంటోందని తేలింది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వేతో పోల్చినప్పుడు అనీమియా శాతం తక్కువగా కనిపించడానికి కారణం రక్తనమూనాల సేకరణ విధానమే అని పరిశోధకులు వివరించారు. సిరలనుంచి రక్తాన్ని సేకరించడంతో పోలిస్తే ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్‌లో కేశ నాళికల నుంచి రక్తనమూనాలను సేకరిస్తారు. లేదా సూదితోగుచ్చి రక్తాన్ని సేకరిస్తారు. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల రక్తహీనత వస్తుంది. ఈ రక్తహీనత సమస్య ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల్లో కనిపిస్తుంది. దీని వల్ల శరీరంలోని అవయవాలకు, కణజాలాలకు తగినంత ఆక్సిజన్ చేరకపోవడంతో శరీరంలో అలసట, బలహీనత, ఇతర ఆరోగ్య సమస్యలు కనిపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. రక్తహీనత ప్రధాన లక్షణాలు తేలికపాటి వాపు, బలహీనత, కండరాలు, కాళ్లనొప్పి వంటివి కనిపిస్తాయి. నడవడంలో ఇబ్బంది పడుతుంటారు. అధిక నిద్ర, బిపి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తహీనత చాలా మందిని పీడిస్తుంటుంది. కొందరిలో ఎర్రరక్తకణాలు ఆకృతి కోల్పోయి త్వరగా చనిపోతుంటాయి. దీంతో ఆరోగ్యవంత కణాల సంఖ్య బాగా తగ్గిపోయి, రక్తసరఫరా సమస్యలు తలెత్తుతాయి. ‘సికిల్ సెల్ అనీమియా’ గా పిలిచే ఈ రుగ్మతకు సంబంధించి పలు నిగూఢ అంశాలను పరిశోధకులు కనుగొన్నారు. అందుకు తాము హెమోగ్లోబిన్ మాలిక్యులర్ డైనమిక్స్ అనుకరణలను వినియోగించినట్టు తెలిపారు. ‘ఎర్రరక్తకణాల జన్యుసంకేతాల్లో మార్పుల (ఉత్పరివర్తనాలు) కారణంగా సికిల్ సెల్ అనీమియా తలెత్తుతుంది. రక్తంలో ఆక్సిజన్ గాఢత తగ్గినప్పుడు, ఎర్రరక్తకణాలు ఒత్తిడికి గురైనప్పుడు, ఆక్సిజన్ సరఫరాకు దోహదపడే ప్రొటీన్ దెబ్బతింటుంది. ఫలితంగా ఈ రక్తకణాలు ఆకృతి కోల్పోతాయి.

# సాహితీ వట వృక్షం జువ్వాడి



ఆయన ఒక సాహితీ వట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్త నే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయమిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ ‘భక్తియోగ’ అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. ‘కల్పవృక్షంలో కైకేయి’, ‘వేయి పడగలలో విశ్వనాథ జీవితం’ వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు “జయంతి” అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు ‘సాహిత్య ధార’ పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

# మహిళలకు స్ఫూర్తి కల్పనా చావ్లా



కల్పనాచావ్లా... భారతదేశ గర్వించ దగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తంగా ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో – అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపించారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. కల్పనా చావ్లా, భారత దేశంలో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీ లాల్ చావ్లా. సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమా నాల బొమ్మలుంచేవాడు. అవి కల్ప నలో స్ఫూర్తిని రగిలించాయి. కల్ప నా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ “ఏరోస్పేస్ ఇంజనీరిం గ్” లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వ విద్యాలయం నుంచి 1984 లో పొందారు. 1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వ విద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు. భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి. టాటా యే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండేవారు. లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహ. చిన్న నాటి నుంచే ఆకాశంలో విహరిం చాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. 1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు. ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటే షనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభించింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్‌లో భాగంగా కొలంబి యా %యూ%-87 అంతరిక్ష నౌకలో ప్రయాణించే టప్పుడు ఆమెఅప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్‌తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాల యాల ఫోటోలను గుజ్రాల్‌కు చూపించారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయ వంతంగా నిర్వహించారు. భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చని పోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావరణం లోకి ప్రవేశిస్తు న్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్పనతో పాటు ఆమె తో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణించారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండింగ్‌కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కా రాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అంద జేస్తుంది. కల్పన గౌరవార్థం దేశం లోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభుత్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగీ, పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆక్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. “పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకు పోయాయి. అందుకు నాన్నే కారణం.” అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు. ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలను కోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవిం చాలి” అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

## పరమ పవిత్రం మాఘమాస అరుణోదయ స్నానం

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవ త్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్స రంలోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్టం లకు “మాఘాది పంచకం” అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. ‘మఘం’ అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘ మాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించే వారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధి పత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగగలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆదివారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణా ధారం. కార్తీకంలో “దీపానికి” ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసంలో “స్నానానికి” అంత ప్రాముఖ్య ఉంది. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. మాఘస్నాన మహాత్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. సూర్యుడు ఉదయించే సమయంలో స్నానం చేస్తే మహాపాతకాలు నశిస్తాయని నిర్ణయ సింధులో పేర్కొన బడింది. మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరు తాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల సాంద్రతల్లో మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక చేయాలి. మాఘ మాసంలో ఉషఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలను లలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది. మాఘమాసంలో సూర్యుడు మకరరాశిలో ఉండే సమయంలో సూర్యోదయానికి ముందు వేడి నీటిలోనైనా ఇంట్లో స్నానం చేసిన స్నానంతోన్కెనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందని చెబుతుంటారు. బావి నీటి స్నానం పన్నెండేళ్ల పుణ్య ఫలాన్ని, తటాక స్నానం ద్విగుణం, నదీ స్నానం చాతుర్గుణం, మహానదీ స్నానం శత గుణం, గంగా స్నానం సహస్ర గుణం, త్రివేణీ సంగమ స్నానం నదీ శత గుణ ఫలాన్ని ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయి. హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాసములో నదీస్నానము చేసి, శ్రీమన్నారాయణుని పూజించి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసంలో ఏ నది నీరైననూ గంగానదితో సమానం. ”గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ – నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు”. గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవ కయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురా ణాలు ఘోషిస్తున్నాయి. స్నానానం తరం శివాలయాలకు వెళ్ళి, నువ్వు ల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.

# 'నాస్తికం ఒకశాస్త్రీయ ఆలోచన విధానం

## జిల్లా కార్యదర్శి భాస్కర్

**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా :** నాస్తికం అంటే ఒక శాస్త్రీయ ఆలోచన విధానం అని నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రము అంబేద్కర్ చౌక్ లో ఫిబ్రవరి 8, 9 తేదీల్లో గుంటూరు జిల్లా మంగళగిరిలో జరగనున్న 33వ జాతీయ నాస్తికమేళా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాస్తిక ఉద్యమం అంటే కేవలం దైవభావాన్ని తిరస్కరించడమే కాదన్నారు. పరిశోధనాత్మకంగా నిరూపితమైన శాస్త్రవిజ్ఞానాన్ని నమ్మటమే అన్నారు. అది మనిషి పురోగమనానికి దోహదం చేస్తుందన్నారు. అమానవీయమైన సామాజిక వ్యవస్థ స్థానంలో సమసమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటుందన్నారు. నాస్తికమంటే ప్రశ్న అని, ప్రశ్న ఆధారంగానే సమాజ ప్రగతి, పురోగమనం వైపు సాగుతోందన్నారు. ప్రశ్నించిన సార్వాకులను సనాతనం శిక్షించింది అన్నారు. ఐదవ శతాబ్దంతో సనాతనం ప్రశ్నించినతత్వవేత్త సోక్రటీస్ కు విషమిచ్చి చంపిందన్నారు. 16 వ శతాబ్దంలో సోనీ బ్రూనోను తగలబెట్టి చంపిందన్నారు. తాజాగా ప్రశ్నిస్తున్నారని కార ణంతో స్టాన్ స్వామి, జె.ఎన్ సాయిబాబా మరణాలకు పాలకులుకారణమ య్యారన్నారు. పాసిస్టు ధోరణి ప్రదర్శిస్తున్న పాలకులను ప్రశ్నిస్తూ బావ వికాస ఉద్యమంలో భాగంగా జరుగుతున్న 33వ జాతీయ నాస్తికమేళాకు వనపర్తి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు, పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు శ్రీరామ్, అబ్రహం గోపాలకృష్ణ ,శ్రీహరి ,సీఎన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవత దర్శనం చేసుకున్న సింగిరెడ్డి.వాసంతి



**అగ్ని దారా న్యూస్ పెబ్బేరు వనపర్తి జిల్లా :**పెబ్బేరు చౌడేశ్వరి జాతర సందర్భంగాబి ఆర్ ఎస్ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి.వాసంతి చౌడేశ్వరి దేవతనుదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు వాసంతి ని ఆహ్వానించి అమ్మవారి శేషవస్త్రం బహుకరించిన సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెవెంటమండల,పట్టణ అధ్యక్షులువనంరాములు,దిలీప్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణంలో భక్తులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి పూరి బాలరాజులు హాజరైనారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తిలో ప్రజలకు కష్టాలు రాకూడదని,మహిళా సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హొమాలు పల్లకి సేవ ఘనంగా నిర్వహించారని,ప్రత్యేకంగా ఆర్యవైశ్య మహిళా సంఘం వారు25 తామర గింజలతో అమ్మవారికలశంలో పెట్టడంతో ప్రత్యేక ఆకర్షణ చేశారు, 102 గోత్రాలు 108 మంగళ హారతులతో ప్రత్యేక పూజను పూజారి చంద్రశేఖర్ శర్మ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దాచ శివకుమార్ న్యాయవాది కో ట్ర రామకృష్ణ పట్టణ అవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు వర్తక సంఘం సీనియర్ కమిటీ నాయకులు కలకొండ బాబు యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ జర్నలిస్ట్ మారం గోవిందు గుప్తా కూన శివ గుబ్బ ప్రణీత్ కూన చందు ఈపూరి భరత్ కూన శ్రీకాంత్ మెడిశెట్టి బాలకృష్ణ కున శివ కళ్యాణ్ రమణ నవీన్ కల్వ భుపేష్ కుమార్ మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కలకొండ భాగ్యలక్ష్మి అనంత ఉమామతి గుబ్బ మాధవి కొండూరు మంజుల ప్రవీణ్ కొంపల శ్రీలక్ష్మి ఆర్యవైశ్యమహిళలు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులే సానపెట్టాలి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** విద్యార్థుల్లో ఉన్న దాగి ఉన్న కళలను,విద్యార్థుల యొక్క ప్రతిభను మొదటగా గుర్తించేది ఉపాధ్యాయులే అని, వాటిని వెలికి తీసే బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిపై ఉంటుందని శుక్రవారం,తెలంగాణ టీచర్స్ యూనియన్ డైరీ ని ఆవిష్కరించిన సందర్భంగా వనపర్తి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు.శుక్రవారం తన చాంబర్లో తెలంగాణ టీచర్స్ యూనియన్ డైరీ ని ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి డి.వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షుడు వెంకటేష్,ఏదులమండలాధ్యక్షుడు,ప్రకాష్ సాగర్ పాల్గొన్నారు.

# రాజాపూర్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజాపూర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. యైటింక్లన్ కాలనీకి చెందిన లక్ష్మి బుక్ సెల్లర్ నిర్వాహకులు వరమణి లక్ష్మణ్ సోదరుడు వరమణి సత్యనారాయణ 13 వ వర్ధంతిని పురష్కరించుకుని ఉద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నోట్ పుస్తకాలు పంపిణి చేసిన లక్ష్మణ్ కు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మేరుగు రాజమౌళి, ఉపాధ్యాయులు మమత, సమతలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలం జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోల్దాసరి సాయికుమార్ తమ్ముడి కుమారుడు సాకేత్ వర్మ కు ఇటీవలే హార్ట్ స్ట0ట్ చేయించుకుని డిశ్చార్జ్ కాగా వారిని పెంచికల్ పేట్ కు చెందిన సిరారపు శ్రీకాంత్ ఫ్యామిలీ ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న ఎద్దు రాజయ్య, తాటికొండ రాజయ్య లను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.జూలపల్లి గ్రామానికి చెందిన ముక్కెర శ్రీనివాస్, మద్దూరి గట్టయ్య, పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ఇరుగురాల పోచమ్మ, మబ్బు భీమయ్య లు ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ...ఈ కార్యక్రమంలో వారి వెంట కమాన్ పూర్ మండల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

# పొన్లకు టాకీ టాకీ ఏమైంది



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** 26 జనవరి 12 గంటల రాత్రి దాటితే మీ ఫోన్ లోకి టకీ టకీ అని రైతు భరోసా డబ్బులు వస్తాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటకే విలువ లేకపోయిందని బిజెపి పార్టీ మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు మూస నరసింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురువ కృష్ణ అన్నారు.తెలంగాణా ప్రభుత్వం ఇస్తాం అన్న రైతు బరోసా ఏకరకు ?15.వేలు ఇప్పటి వరకు రెండు సిజన్లకు కలిపి ప్రతి ఎకరాకు 30 వేల వరకు రైతులకు బాకీ పడ్డారని వాటన్నింటినీ కూడా రైతులకు వారి ఖాతాల్లో వేయాలని అలాగే రుణమాఫీ పూర్తిగా ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేవిధంగా చూడాలని దేశానికి అన్నం పెట్టే రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ తిరుపతయ్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ.ఈశ్వర్.నవీన్.అనిల్.దీపక్ నాయక్.తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రత మహొత్సవాల సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు గాను ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు ఇవ్వరాదు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పోలీసులు నజీర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాతగూడూర్ ఎంపీటీసీ స్థానాన్ని యధావిధిగా కొనసాగించాలి

**అగ్నిదారన్యూస్ ::ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండలం లో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలతో మండల ప్రజా పరిషత్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ గెజిట్ లో పాత గూడూర్, రాజారాం పల్లి గ్రామాలను కలుపుకొని ఒక మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం గా ఏర్పాటు చేశారు. కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గం ఎలా ఉందో, అలాగే కొనసాగించాలని,గతంలో ఎంపిటిసి నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజారాంపల్లితో తమ గ్రామాన్ని కలపడం సరికాదని గ్రామస్తులు ఆరోపిస్తూ,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై శుక్రవారం పాత గూడూరు గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అధికారులు స్పందించి మా పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గాన్ని యధావిధిగా పాత పద్ధతి (పాత గూడూర్,సూరారం) గానే కొనసాగించాలని గ్రామస్తులంతా కోరుతున్నారు.

# విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్.** :మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నంచర్ల పాఠశాల విద్యార్థినులు సుమశ్రీ, అస్మీన్ బేగం మొదటి, రెండవ బహుమతి, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి విష్ణు మూడవ బహుమతి అందుకున్నారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పాండురంగారెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సైన్స్ ఇన్చార్జి ఉపాధ్యాయుడు శ్రీకాంత్, రవి కిరణ్, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి గీత, రజిత పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు సుమన్ నాయక్ సోదరుడు హరికిషన్ వివాహ వేడుక కడ్తాల్ మండల కేంద్రంలోని ఎస్ ఎల్ ఆర్ గార్డెన్ లో వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఆమనగల్ పట్టణంలోని కాటమయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళసుభాష్,ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, చలిచీమల సతీష్, గుజ్జరి గోపి, ఈర్లపల్లి ప్రవీణ్, స్ప్రైలర్ మణి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన దాసరపు తిరుపతి (48) అనే వ్యక్తి ఉరి వేసుకొని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలకు వెళ్తే తిరుపతి గత కొంతకాలంగా మద్యానికి బానిసై అనారోగ్యంతో బాధపడుతూ ఈ ఘాతుకానికి పాటుపడ్డాడు. ఉదయం ఇంట్లో నుండి వెళ్లి గుండారం రిజర్వాయర్ వద్ద గల ప్రకృతి వనంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)** సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల్ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో మసూద్ షరీఫ్ సూచించారు.

పిప్పడపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో వారు మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతోపాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని, సక్రమంగా అందేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమ స్యలు ఏమైనా ఉన్నాయా, కుల దూషణలు జరుగుతున్నాయా, పీసా చట్టం అమలు జరుగుతుందా లేదా ఎంతమందికి చట్టంపై అవగాహన ఉంది అనే అంశాలను అధికారులు తెలుసుకున్నారు యాప్, అభయ హస్తం పై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారికి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫోన్లో దిశ యాప్ ఉంటే మహిళలకు, బాలికలకు పోలీసులు పక్కనే ఉన్నట్లు అని ఎమ్మార్వో తెలిపారు. ఎస్ఓఎస్ నొక్కితే నిమిషాల్లో పోలీసుల నుంచి సహాయం అందుతుందన్నారు. ఆపద సమ యంలో ఉన్నవారు 100, 112కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసుల సహాయం పొందగలరని సూచించారు మాజీ సర్పంచ్ లు. మాజీ ఎంపిటిసి కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగప్ప నాయకులు రాజు గ్రామ పెద్దలు యువకులు నాయకులు కార్యక్రమంలో ఎమ్మార్వో సీనియర్ అసిస్టెంట్ నాగరాజ్ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన అంబటి బయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారు జామున మరణించడం జరిగింది. స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 రూపాయలు బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు. అనంతరం దేవునిపడకల్ వాలీబాల్ టిం అద్యక్షుడు కుమ్మరి మల్లేష్ తనవంతుగా 3000/- అందించారు, ఈ కార్యక్రమంలో, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అంబటి రమేష్, నాయకులు , మాజీ ఎంపీటీసీ కడమోని రవి, అంబటి లింగయ్య,అంబటి వెంకటేష్ ,గుంటి గణేష్, కడమోని సత్తయ్య, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు సుమన్ నాయక్ సోదరుడు హరికిషన్ వివాహ వేడుక కడ్తాల్ మండల కేంద్రంలోని ఎస్ ఎల్ ఆర్ గార్డెన్ లో వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఆమనగల్ పట్టణంలోని కాటమయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళసుభాష్,ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, చలిచీమల సతీష్, గుజ్జరి గోపి, ఈర్లపల్లి ప్రవీణ్, స్పైలర్ మణి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మ జాతరకు వన్నెతెచ్చిన బండలాగుడు పోటీలు

### సాంప్రదాయ పోటీలు సంస్కృతికి చిహ్నాలు

### వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** పెబ్బేరు చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా సీనియర్ విభాగ వృషభరాజ బండలాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని, చౌడమ్మ జాతరకు వన్నెతెచ్చాయని ఆయన అన్నారు. సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారంపెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని చూడాలని ఆయన కోరారు. అంతమందు ఆయన చౌడేశ్వరి మాతను దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ప్రజా గాయకుడు గద్దర్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు పోషకులు, నిర్వాహకులు రైతు సంఘం నాయకులు మండల పరిధిలో గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ యువత సర్దార్ సర్వాయి పాపన్న ఆశయం కోసం నడుం బిగించాలి



### గౌడ సంఘం అధ్యక్షుడు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** వెల్దండ మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులతో కలిసి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ గోల్కొండ కోటపై యుద్ధభేరి రగిలించి బడుగు బలహీన వర్గాల జెండా ఎగరవేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడ కులస్తులు నడుము బిగించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. పట్టణంలోని శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెల్దండ మండల గౌడ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్, తాలూకా అధ్యక్షుడు అల్లాజిగౌడ్, మండల గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో, అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రామచంద్రయ్య గౌడ్, మహేశ్వర గౌడ్, పెద్దయ్య గౌడ్, అంజయ్య గౌడు, జంగయ్య గౌడు, నాగరాజు గౌడ్, అల్లాజి గౌడ్, రామచంద్ర గౌడ్, మల్లేష్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం నీ సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ల సన్మానలో భాగంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం నీ ఘనంగా సన్మానించిన బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అయంలో కల్వకుర్తి పట్టణ%శీ% అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగింది అని ఆయన అన్నారు.ఆయనతోపాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణంలో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం గద్దర్ విగ్రహ నిర్మాణ%శీ% ఆవరణలో ప్రజా యుద్ధనౌక గద్దర్ నిర్మాణ కమిటీ లక్ష్మణ్ శర్మ ఆధ్వర్యంలో దివంగత నేత గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడు పరుష పాకూల శేఖర్, బి సి సెల్ అద్యక్షుడు గోపాల్, బి సి సెల్ పట్టణ అధ్యక్షుడు సైదుల్ యాదవ్,సదానందం గౌడ్, రజిత,పర్వతలు,తది తరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రామచంద్రయ్య కి పరామర్శ



### టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం రఘాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామ రామచంద్రయ్య గత వారం రోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాఘాయిపల్లి లోని వారి నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఆప్టికల్ షాప్ ప్రారంబించిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్ పట్టణ కేంద్రంలో సాయిరాం మెడికల్ పాపిశెట్టి శ్వేత రాము నూతన అప్టి కల్ షాప్ నీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో,శృతిలయ కల్చరర్ అకాడమి చిత్తరంజన్ దాస్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,అనిల్ గౌడ్,అభినవ్ రెడ్డి,కొండల్ రెడ్డి,మల్లేష్ నాయక్,కృష్ణయాదవ్,శేఖర్,శ్రీపతి, శ్రీను,మహేష్,కళ్యాణ్, భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ గ్రామ అద్యక్షుడు పెరు మళ్ల విజయ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పెరుమళ్ళ విజయ్ మాదిగ అధ్యక్షతన. నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ. రాష్ట్ర నాయకులు వీరస్వామి మాదిగ, పాల్గొనడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 7న వేల గొంతుల లక్ష డప్పుల మహా ఆయుధ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ గ్రామాన మాదిగ బిడ్డలు ఇంటికి తాళాలు వేసి డబ్బులు సంకలో పెట్టుకొని తరలిరావాలని వర్గీకరణ పౌరులు మన హక్కులు సాధించుకోవడానికి అందరూ పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ రక్త బంధువులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

## భక్తులు కోరిన వరలు కురిపించే అభయ ఆంజనేయ స్వామి

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** గౌడ సంఘం నాయకుల కోరిక మేరకు కాటమయ్య గుట్టపైకి దాదాపు రూ.10 లక్షలతో సి.సి రోడ్డు నిర్మాణంపూర్తి చేసి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపిన కంఠమహేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు

ఆమనగల్ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు శ్రీ రేణుకాఎల్లమ్మ,శ్రీమైసమ్మ,నవగ్రహాలు మరియు కౌండిన్య మహర్షి వార్ల కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించండం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ టాస్క్ సీ ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మెన్ సుంకిరెడ్డి



రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,పబ్బతి ఆంజనేయస్వామి వారి ఆశీర్వాదాలతో అందరు సుఖ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈసందర్భంగా కంఠమహేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కాటమయ్య గుట్ట పైకి ఐక్యత ఫౌండేషన్ ద్వారా 280 మీ. సి.సి రోడ్డు(10 లక్షలతో నిర్మాణం చేసి పూర్తి దేవాలయ అభివృద్ధి తోడ్పాటును అందించిన చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,దేవాలయ కమిటీ చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్,సెక్రటరీ గంగా రవీందర్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు వెంకటయ్య గౌడ్,సతీష్ గౌడ్,సురేష్ గౌడ్ లతో పాటు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, గుజ్జులా మహేష్,సినీయర్ నాయకులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,జనరల్ సెక్రటరీ అభినవ్ రెడ్డి,మల్లేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,మైసయ్య,యువజన నాయలు భరత్ గౌడ్,రాజేందర్ నాయక్ లు మరియు దేవాలయ కమిటీ సభ్యులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన అంబటి బాయమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,3000రూపాయలు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,4000 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు, అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శ్రీశైలం 3000 వేల రూపాయలు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్, మాజీ అధ్యక్షులు అంబటి లింగయ్య, సెక్రటరీ కడమోని వెంకటేష్, పద్మ సత్యం, అంబటి బిక్షపతి ,రాజమోని శంకర్, అంబటి రమేష్, కడమోని సత్తయ్య, అంబటి పెద్ద కృష్ణయ్య , తుమ్మల మల్లేష్, రాజమోని శ్రీను, కడమోని యాదయ్య, అంబటి సాయిలు, కడమోని యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** రామగుండంలో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను అతి త్వరలో పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రి నీ కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలసి రామగుండం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగలరని,అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండంలో అమలు చేస్తున్న విధానం గురించి పెండింగ్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ వివరించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందించరని ఎమ్మెల్యే తెలిపారు, రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



## – తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంథని పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తానని, ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. నిత్యం ప్రజల కష్టాలతో మమేకమవుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మంథని నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో జర్నలిస్టులు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలాలో అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సభ్యులు దొరగోర్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన మల్లయ్య ను సన్మానించిన అధికారులు.

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో జనరల్ మజ్దూర్ లైసెట్టి మల్లయ్య ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారంనాడు యాజమాన్యం గని పై ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గని మేనేజర్ రమేశ్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎగ్బాల్ షరీఫ్ మల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి వన్ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎ.సురేష్, నాయకులు నేరేళ్ళ తిరుపతి, గన్నెర్ల చెంద్రయ్య, నరేశ్, ఏగోళపు శంకర్, కొప్పుల లింగయ్య, సర్దార్, సంపత్ రావు తదితరులు పాల్గొని మల్లయ్య దంపతులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలపడం తో పాటు వారి యొక్క శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు.

# అధ్యక్ష పదవికి ఆశ పడుతున్నది ఎవరు?

## మాజీలకే మళ్లీ అవకాశమా!



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుని కోసం ఆశ పడుతున్నదిఏవరా అని ప్రశ్నార్థకంగా మారింది సీనియర్లు ఆశ పడుతున్నారు కానీ బిజెపిలో కొన్ని సిద్ధాంతాలను పాటించే ఆనవాయితీ ఉన్నది 60 సంవత్సరాలు దాటిన వారికి, ఇతర పార్టీల కెళ్ళి వచ్చిన నాయకులకు జిల్లా అధ్యక్ష పదవి వంటి బాధి తులు ఇవ్వడం బిజెపి సాంప్రదాయం కాదని కొందరు అంటున్నారు ఏది ఏమైనప్పటికీ వనపర్తి జిల్లా అధ్యక్ష పదవి కోసం, అభిప్రాయ సేకరణ పూర్తయింది ఈసారి అధ్యక్ష పీఠం ఎవరి ని వరిస్తుందో అని ఆసక్తికరంగా ఉన్నారు మరొకసారి అవకాశం ఇవ్వాలని డి నారాయణ మాజీ జిల్లా అధ్యక్షులు తన ప్రయత్నం తన కొనసాగిస్తున్నారు అదే విధంగా పార్టీలో సీనియగా బీసీ సామాజిక వర్గం చెందిన 35 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న బీ శ్రీశైలం రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి, వారితోపాటు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 30 సంవత్సరాలు పార్టీకోసం పనిచేస్తున్ననానని రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గత ఎన్నికల్లో జడ్పిటిసి గా పోటీ చేసిన అనుభవం రాష్ట్ర పార్టీ నేతలతో సంబంధాలు ఉన్నాయని తప్పకుండా ఈసారి తనకే వస్తుందని,రాష్ట్ర పార్టీ ముఖ్యంగా మరొకసారి మాజీ అధ్యక్షులను కొనసాగించాలంటే తప్పకుండా నారాయణ కి అధ్యక్ష బాధ్యతలు ఇస్తారని ఊహాగానాలు ఉన్నాయి లేదంటే బి శ్రీశైలం బీసీ సామాజిక వర్గం చెందిన సీనియర్ గా గుర్తింపు ఉన్న నాయకునికి వచ్చే అవకాశం ఉంది వీరిద్దరూ బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి పార్టీ ఆలోచిస్తుంది, ఈసారి తప్పకుండా వనపర్తి సీటు కైవాసం చేసుకోవాలనే ఉద్దేశంతో పార్టీ, తన సిద్ధాంతాలను పక్కనపెట్టి, గెలుపు గుర్రానికి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు, పార్టీలోని ఉన్నత స్థాయి నేతలు ఆలోచిస్తున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి.

# ఆశయాన్ని బతికించేది విప్లవం



## ఆయన మరణం ఆశయాల వనం

## గంగవరం రామకృష్ణారెడ్డి

**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా :** ఆశయాలను బతికించేటివి విప్లవాలని గద్దర్ మరణించిన నాడే తెలంగాణలో ఒక విప్లవాల వనం ఉన్నట్లు తెలిసిందని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. విప్లవయుద్ధ నౌక గద్దర్ పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్దర్ లాంటి వారికి మరణం ఉండదని వారి ఆశయాల కోసం విప్లవాలను రగిలించే వ్యక్తులలో మొట్టమొదటి వరుసలో ఉండే వ్యక్తిగద్దర్అని,ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తూ, ఆయన పేరిట ప్రభుత్వం అవార్డులు ప్రకటించడం, ఆయనను స్మరించుకోవడం శుభ పరిణామం అని రామకృష్ణారెడ్డి అన్నారు.

# గద్దర్ ఒక ఉద్యమ కెరటం



## సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గద్దర్ ఒక ఉద్యమ కెరటం అని, పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రజా యుద్ధనౌక గద్దర్ నిరంతరం పోరాడారని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో గద్దర్ 76 వ జయంతి వేడుకలను సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు జోహార్లు అర్పించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ.. తన ఆట,పాటతో లక్షాది మందిని మేల్కొల్పిన గొప్ప గాయకుడు గద్దర్ అని ప్రశంసించారు. సామాన్యులకు అర్థమయ్యే విధంగా పాటలు అల్లి ఉత్తేజపరిచేవాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన పాత్ర మరువలేనిదని తెలిపారు. గద్దర్ మృతి ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, స్వామి, ఎన్టీపీసీ సమతా సైనిక్ దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతికుమార్, చందనగిరి శివప్రసాద్, దుర్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన గుర్రం విజయలక్ష్మి

**హైదరాబాద్ :** ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ఇదీ ఆ లేడీ రియల్టర్ స్టైల్.. అలా.. అక్రమంగా విల్లాలు కట్టి ఏకంగా రూ.300 కోట్ల మోసానికి తెరలేపిన శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ యాజమాని గుర్రం విజయలక్ష్మిని దుండిగల్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. అక్రమ లేఅవుట్స్‌తో ప్రజలను మోసంచేసి కోట్ల రూపాయలు దోచేసిన రియల్టర్ గుర్రం విజయలక్ష్మి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి విదేశాలకు పారిపోతుండగా దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి.. రిమాండ్ కు తరలించారు..

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా గోదావరిఖని బస్ డిపో నందు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రామగుండం ట్రాఫిక్ సిఐ, ఎంవిఐ,డిపో మేనేజర్. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ...టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, బస్సు నడిపేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, మద్యం తాగి వాహనం నడప రాదని తెలియజేశారు. కార్యక్రమం లో ఉత్తమ డ్రైవర్లను అభినందించడం జరిగినది. రాజేశ్వరరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌రామగుండం ట్రాఫిక్,ఆర్టీసీ డ్రైవర్లు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వద్దు...రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలి

**రూల్స్ అతిక్రమిస్తే కఠినమైన చర్యలు.**

**ప్రజా భద్రత లో రాజీ పడం.**

**రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలి.**

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.**










**అగ్నిధారన్యూస్ పెద్దపల్లిజిల్లా:**రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హెల్మెట్ అవగాహన హెల్మెట్ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహన ర్యాలీ ని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ సబ్ జడ్జి స్వప్నరాణి జెండా ఊపి ప్రారంభించినారు. బైక్ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి జెండా, మసీద్, అమర్ నగర్, అయ్యప్ప జంక్షన్ ల మీదుగా నందన గార్డెన్స్ వరకు కొనసాగించినారు. అనంతరం నందన గార్డెన్స్ లో ఆటో, లారీ, వ్యాన్, కార్ డ్రైవర్ లకు విద్యార్థులకు రోడ్ భద్రత పై అవగాహన సదస్సులో భాగంగా డ్రైవర్ లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినారు. అవసరమైన కళ్ల జోళ్ళ ను ఉచితంగా ఐఎంఏ పెద్దపల్లి వారి సహకారంతో అందజేస్తామని సి పితెలిపినారు. ట్రాఫిక్ పోలీసులు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ భద్రతకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించి ప్రతి పాఠశాల కలశాలలలో ఏర్పాటు చేసి ఇంకా అవగాహన పెరిగేవిధంగా చేయాలని సూచించారు. జ్యోతి ప్రజ్వలనా అనంతరం. ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు మాట్లాడుతూ.... ఏ యుద్ధం లో జరగనంత ప్రాణ నష్టం మన నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలలో జరుగుతుంది అన్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... ఇకనుండి సబ్ డివిజన్ లో రోడ్డు భద్రత విషయం లో కఠినంగా వ్యవహరించి రోడ్ ప్రమాదాలు జరుగకుండా చూస్తామని ఎటువంటి పైరవి లకు తావివ్వమని అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చూడాలన్నారు. రూల్స్ ని అతిక్రమించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అవసరమైతే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.అడ్మిన్ డీసీపీ రాజు మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలలో జరిగే నష్టం ఎక్కువైనందున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను వారం నుండి నెల రోజుల వరకు పెంచినారని అందరూ అవగాహన పెంచుకుని నియమాలు పాటించాలని తెలియజేశారు. పెద్దపల్లి డీసీపీ చేతన మాట్లాడుతూ.... ట్రాఫిక్ రూల్స్ పోలీస్ కోసం కాదు, పోలీస్ కనిపిస్తేనే నియమాలు పాటిస్తాం అనే నిర్లక్ష వైఖరీ మానుకుని యువత ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు సేఫ్టీ పాటిస్తూ సక్రమ మార్గం లో వెళ్లినట్లయితే జీవితం లో ముందుకు వెళ్తామని తెలియజేశారు. జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వరూప రాణి మాట్లాడుతూ.... ప్రజలందరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టప్రకారం నడుచుకోవాలని సూచించారు. కొత్త చట్టాల ప్రకారం జరిమానాలు శిక్షలు పెరిగినాయని నిర్లక్ష్యంగా వ్యవరిస్తే చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని వాటి అమలులో ఎక్కడ వెనుకాడబోమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే తీవ్రమైన నేరంగా పరిగణించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ..... హెల్మెట్ ర్యాలీ నిర్వహించె సమయంలో చాలా మంది వాహనదారులు కుటుంబ సభ్యులతో పరిమితికి మించి వెళుతు 90 శాతం మంది హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం గమనించడం జరిగింది అని అన్నారు. రోడ్డు భద్రత భద్రతలో వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వారితో పాటు ఇతరులకు కూడా పాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉన్నాయన్నారు. అటువంటి వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరించ వద్దని, కఠిన వైఖరితో ఉండాలని చట్టాన్ని గౌరవించి నియమాలు పాటించినవారికే సహకారం అందించాలని సూచించారు. నిర్లక్ష్యపు వైఖరిలా వల్ల ప్రమాదాలు జరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికీ జరిమానాలు విదిస్తున్న ప్రజలు జరిమానాలు కడుతున్నారు అన్నారు. కాని వారిలో మార్పు రావడం లేదు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన వారిని కోర్టు లో ప్రవేశపెట్టడం తో వారికీ జైలు శిక్ష, జరిమానా సోషల్ సర్వీస్ చేపించడం జరుగుతుంది అయినా కూడా మరల పట్టుపడడం జరుగుతుంది. ఇండియా లో 90 శాతం మంది వాహనాలు వాడుతున్న వారిలో చాలా వరకు హెల్మెట్ వాడడం లేదు ప్రమాదం జరిగి చనిపోయిన సందర్భం లో హెల్మెట్ వాడకుండా తలకు బలమైన గాయం తగిలి చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంది అన్నారు. వాహనాల తనిఖీ, అవగాహనా సదస్సు లలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత పాటించకూడా, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే వాహనాలు సిజ్ చేస్తామని హెచ్చరించాలి అని అధికారులకు సూచించారు. గత సంవత్సర కాలంలో పోలీస్ కమిషనరేట్ వాహనదారులు 10 కోట్ల రూపాయలు జరిమానాలు చెల్లించాలని గుర్తు చేశారు.

ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని హెచ్చరించారు.నంతరం ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా వాహనాలు నడిపిన డ్రైవర్లను ఘనంగా సన్మానించినారు. కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ వారి సహాయంతో మున్సిపల్ కార్మికులకు పాత్రికేయులకు హెల్మెట్ లను ఉచితంగా అందించారు.

ఈ కార్యక్రమం లో డీసీపీ పెద్దపల్లి చేతన ., జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ సబ్ జడ్జి స్వప్నరాణి , అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు,పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జానీ నర్సింహులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సీఐ ప్రవీణ్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి :** హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు.పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెడల్స్ అందజేసిన జిల్లా ఎస్పీ




రోహిత్ రాజు

పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ ను అందజేశారు.పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా,ఉత్తమ సేవా,సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరెడ్ మైదానం నందు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు,సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బీ సిఐలు నాగరాజు,శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఇంకా మెరుగవుతాయి

**యూఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో**

**హైదరాబాద్ :** అమెరికా యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యుఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. బంజారా హిల్స్ లోని హయత్ ప్లేస్ హోటల్లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని పాత నిబంధనలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదని ఈ నిబంధనను మాత్రమే కఠిన తరం చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఎన్, ఓపీటీ, సీపీటీ వంటి రూల్స్ ఏవీ మారలేదని తెలిపారు. గ్లోబల్ ట్రీ ఫౌండర్ శుభకర్ మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీలలో చదువుకోవాలని విద్యార్థులు తొలిసారి వీసా ఇంటర్వ్యూలకు హాజరవుతున్న విద్యార్థులు కొన్ని మెళకువలు, కొంత సబ్జెక్ట్ నాలెడ్జ్తో వీసాలను సులభంగా పొందవచ్చునిన అన్నారు. వీసా పొందేందుకు అవసరమైన మెళకువలను కూడా ఆయన వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకిన్ అమెరికా నినాదం వల్ల వేలాది మంది మన విద్యార్థులకు సైతం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా వందకుపైగా ప్రఖ్యాత యూనివర్సిటీల ప్రతినిధులతో విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నట్లు గ్లోబల్ ట్రీ సీఈవో శ్రీకర్ తెలిపారు. ఏ యూనివర్సిటీల్లో స్కాలర్షిప్లు ఇస్తున్నారో, వసతులు, అందిస్తున్న కోర్సుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**ఎస్ఆర్ ఆర్ కాలేజీ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్ ర్యాలీ**

**ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవం**

**కరీంనగర్ :** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతినెల అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, ప్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సీ సీ కేడేట్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ పుకేట్ కు డైరెక్టు ఫ్లైట్

**రంగారెడ్డి :** శంషాబాద్ విమానాశ్రయం నుండి బ్యాంకాక్ పుకేట్ విమానాశ్రయానికి నేరుగా విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ శుక్రవారం ప్రారంభించింది. బుధ, శుక్ర, ఆదివారాల్లో వారానికి 3 ట్రిప్పుల చొప్పున హైదరాబాద్ నుండి పుకెట్ కు విమానాలను నడపనుంది. హైదరాబాద్‌తో అంతర్జాతీయ ప్రయాణాలను అనుసం ధానం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. .

## గురుకుల పాఠశాలలో అగ్ని ప్రమాదం

**కొమురంభీం ఆసిఫాబాద్ :** కాగజ్నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు సమీపంలోని జ్యోతి బాపులే బాలుర గురుకుల పాఠశాలలోని వంటశాలలో గ్యాస్ లీక్ కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. సమాచారం అందుకోగానే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు

## కేతేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**నల్గొండ :** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేతేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అభినందించారు. లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com